# పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేద్దాం

**చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని, మట్టి వినాయక విగ్రహాలతో పూజలు చేయాలని, వినాయక చవితి పండగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అన్ని విఘ్నాలను, సంకటాలను తొలగించి విజయాన్ని అందించే వినాయక చవితి పండుగ ప్రతి ఇంట వారి విఘ్నాలను తొలగించి ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో తుల తూగాలని కోరుకుంటూ మట్టి గణపతిని పూజించడం ద్వారా పర్యావరణానికి మేలు చేసిన వారమవుతాని తద్వారా పర్యావరణాన్ని కాపాడు కునేలా ప్రతి ఒక్కరూ ఈ విషయంలో భాగస్వాములు కావాలని మట్టి గణపతిని పూజిద్దాం అంటూ జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, డిఆర్ఓ బి.పుల్లయ్య ఆ ప్రకటనలో తెలిపారు.


18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 7 సెప్టెంబర్ 2024 | పేజీలు 10













సూర్య
నేటిదినపత్రిక
పాత్రికేయులకు,
మా పాఠకులకు
వినాయక
చవితి
శుభాకాంక్షలు.








| FLAT | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| FACING | EAST | EAST | EAST | EAST | EAST | WEST | EAST | WEST | WEST | WEST | EAST | EAST |
| FACING | 3BHK | 3BHK | 3BHK | 3BHK | 3BHK | 3BHK | 3BHK | 3BHK | 3BHK | 3BHK | 2BHK | 2BHK |
| AREA in Sft | 1750 | 1630 | 1935 | 1890 | 1765 | 1630 | 1630 | 1595 | 1770 | 2010 | 1255 | 1295 |

Office Address
Flat # 101, Amigos Pine Tree Aparments
Thimminaidupalem, Lepakshi Hospital Road, Tirupati.
Site Address
Amigos Red Oaks Apartment, Opp. to new
Grama Sachivalayam, Near Chakra Gardens, Avilala, Tirupati.
96032 22822 / 96032 22722
info@amigosventures.com
AMIGOS
Builders & Developers
www.amigosventures.com
Anith Reddy
Founder & Managing Director

## ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం అదనపు ఈఓ తనిఖీ



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని ధర్మగిరి వేద విజ్ఞాన పీఠాన్ని బుధవారం సాయంత్రం టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి పరిశీలించారు. అందులో భాగంగా వేద విజ్ఞాన పీఠంలో వేద విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, ధర్మగిరి ప్రిన్సిపల్ అవధాని, విజిఓ రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి నవరాత్రి వేడుకలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని వినాయక యూత్ కమిటీ వారి ఆధ్వర్యంలో అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలో వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీవారు తెలియజేశారు. శనివారం ఉదయం 11 గంటలకు విగ్రహ ఆవిష్కరణ, తొలిపూజ, మంగళహారతి, సాయంత్రం గణపతి మోదగ హెూమం మంగళ హారతి ఉంటుందని, అలాగే ప్రతిరోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో, ఆర్కెస్ట్రా, మ్యాజిక్ షో, క్లాసికల్ డ్యాన్స్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ, నవరాత్రులు నిర్వహిస్తూ 15వతేదీ ఆదివారం మద్యాహ్నం 12 గంటల నుండి, బాణసంచా, ముళబాగిల్, డ్రమ్స్, దేవరెద్దులు, చెక్కభజనలు, మంగళ వాయిద్యములతో స్వామి వారు పురవీధుల గుండా విహరిస్తూ నిమర్జనం నిర్వహించబడునని వినాయక యూత్ కమిటీ నిర్వాహకులు తెల్పారు.

## సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమం




**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో చిత్తూరు జిల్లా కలెక్టర్, కుప్పం కడ పథక సంచాలకులు ఆదేశముల మేరకు సంపూర్ణ పారిశుద్ధ్య కార్య క్రమం శుక్రవారం కొలమడుగు గ్రామ పంచాయతీలో ప్రారంభిం చామని ఎంపీడీవో కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముళ్ళ పొదలు తొలగించుట, మురుగునీటి కాలువలు శుభ్రం చేయుట, చెత్త కుప్పలను, పేడదిబ్బలను తొలగించుట, ట్యాంకులు శుభ్రపరచుట మొదలగు కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ప్రజల అవగాహన కోసం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాంతీపురం మండల పార్టీ అధ్యక్షులు, విశ్వనాధ నాయుడు, మాజీ ఏఎంసి ఉపాధ్యక్షుడు నాగరాజు, ఈఓపిఆర్‌డి రవినాయక్, ఏఎన్ఎం సరస్వతి, టిడిపి నేతలు, గ్రామస్థులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, ఉపాధి హామి పథకం కూలీలు, మెడికల్ సిబ్బంది, పంచాయతి కార్యదర్శి నరేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు డాలర్స్ గ్రూప్ దాతృత్వం

### 10 లక్షల రూపాయలు ప్రకటించిన దివాకర్ రెడ్డి




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రాజధాని విజయవాడలో వరద ముంపుకు గురైన ప్రజలకు తమ వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో తిరుపతికి చెందిన డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి 10 లక్షల రూపాయలు విరాళం అందజేసి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆ విరలానికి చెందిన చెక్కును చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా వరదలు వచ్చి విజయవాడలోని సింగ్‌నగర్ తదితర ప్రాంతాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్ని విధాల సహాయం చేయాలో అన్ని రకాలుగా 74 సంవత్సరాల వయసులో ఆయన చేస్తున్నారని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని తమ వంతు సహాయంగా అక్కడి ప్రజల అవసరార్థం రూ.10లక్షలు తమ సంస్థ నుంచి తన బాధ్యతగా అందజేస్తున్నట్లు చెప్పారు.

## ప్రజలకు ఎమ్మెల్యే వినాయక చవితి శుభాకాంక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విఘ్నాలు తొలగించి శుభాలను కలిగించే వినాయకస్వామి పండుగను సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించి స్వామి కృపకు పాత్రులు కావాలని, నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరిపై వినాయకుని ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. వినాయక పండుగ రోజు పర్యావరణ హితమైన మట్టిగణనాథులనే పూజించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. పోలీసులు సూచించిన సమయాల్లోనే నిర్వాహకులు నిమజ్జనం చేయాలన్నారు

# అమృత సరోవర్ భూగర్భ జలాలు వృద్ధికి సోపానాలు

### కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ కార్యదర్శి ఆశిష్ గుప్తా



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలో కేంద్ర గ్రామీణాఅభివృద్ధి శాఖ అధికారులు పర్యటించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ కార్యదర్శి ఆశిష్ గుప్తా ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమీషనర్ శివ ప్రసాద్ తిరుపతి జిల్లా డ్వామా పథక సంచాలకులు సివి శ్రీనివాస్ ప్రసాద్, పుత్తూరు క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.సరితలు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం కొబాక, బండారు పల్లి పంచాయతీలలో చేపట్టిన అమృత సరోవర్‌ను పరిశీలించి ఉపాధి హామీ పథకంలో అమృత సరోవర్‌లను చేపట్టడం వల్లన గ్రామీణ పేద ఉపాధి హామీ కూలీలకు పనులు కలిపించడంతో పాటు గ్రామ పరిసరాలలో భూగర్భ జల్లాలు వృద్ధి చెంది పరిశుభ్రమైన త్రాగు నీరు గ్రామీణలకు అందడం వల్లన ఆరోగ్యకరమైన జీవనంను సాగించుటకు వీలు అగుతుందని తెలిపారు. అమృత సరోవర్ లలో చేపలు పెంపకం చేపట్టడం వల్లన గ్రామ పంచాయతిలకు ఆర్థిక వనరులు చేకూరతాయాన్ని తెలియజేశారు. అమృత సరోవర్ కట్ట చుట్టూ చెట్లు నాటాలని సూశించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ కార్యదర్శి ఆశిష్ గుప్తా 17 అడుగుల రావి చెట్టును కొబాక అమృత సరోవర్ వద్ద నాటారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమీషనర్ శివ ప్రసాద్ వారు వేప చెట్టు నాటడం జరిగింది. రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి. మండలం పార్టీ అధ్యక్షుడు పున్నారావు. సీనియర్ పార్టీ నాయకులు చంద్రారెడ్డి. సుబ్రమణ్యం యాదవ్. తదితరులు మండలంలో మరిన్ని చోట్ల అమృత సరోవర్‌లు నిర్మించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గిడ్డయ్య, ఈఓపీఆర్డీ రమణ, ప్రజాప్రతినిధులు, కొబాక, బండారుపల్లి సెక్రటరీలు, సచివాలయం ఉద్యోగులూ ఫీల్డ్ అసిస్టెంట్‌లు అమ్ములు, వెంకటేష్ రెడ్డ్, ఉపాధి కూలీలు, ఉపాధి హామీ జూనియర్ ఇంజనీర్ పంజాడ బాలాజీ రావ్, టెక్నికల్ అసిస్టెంట్‌లు రవీంద్రుడు, మనోహర్, పట్టాభి రెడ్డి, బిఎఫ్‌టిలు కల్పన, వేంకటాద్రి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పలు దుకాణాలు దగ్ధం

### సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లి మండల కేంద్రం చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం వేకువజామున కన్నయ్య, వెంకటరమణ అనే వ్యక్తులకు చెందిన చెప్పులు,పూల దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు ఘటన ప్రాంతానికి చేరుకొని మంటలను ఇతర దుకాణాలకు వ్యాప్తి చెందకుండా ఆపివేశారు. స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో సుమారు చెప్పులు దుకాణం సంబంధించిన రూ.2లక్షల ఆస్తినష్టం జరిగిందనిబాధితులు తెలిపారు. ప్రాణాపాయం తప్పడంతో ప్రజలు ఊపిరిపించుకున్నారు. గతంలో కూడా ఈ షాపులు పక్కన ఉన్నటువంటి కొన్ని షాపులు ఇదేవిధంగా అగ్నికి ఆహుతి ఇవ్వడం వలన పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఈ అగ్ని ప్రమాదంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందా? మరి ఇంకేదైనా కోణం ఉందా? అనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉందన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**

మండలంలో పక్షోత్సవాలలో భాగంగా కార్వేటి నగరం పంచాయతీ పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్‌లు, అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. ఎంపీడీఓ లక్ష్మీపతి మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ప్రధమంగా పనిచేస్తున్న మీరు మీ ఆరోగ్య భద్రత కూడా చూసుకోవాలని చేతి బ్లౌజ్, మాస్క్ తప్పని సరిగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఆనందమూర్తి, వైద్యులు భాగ్యలక్ష్మి, డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ శృతి యూసఫ్, సుమలత పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రౌడీయిజాన్ని సహించేది లేదు

### తిరుపతి డీఎస్పీ వెంకటనారాయణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈనెల 4వ తేదీ జరిగిన ఘటన సంబందించి ఇద్దరు రౌడీ షీటర్ల మధ్య వ్యక్తిగత గొడవ మాత్రమేనని ఇందులో ఎలాంటి రాజకీయ ఉద్దేశంగానీ ప్రమేయంగాని లేదని సాయి, పార్థు ఇద్దరు రౌడీ షీటర్లను అరెస్ట్ చేసి జైలుకు తరలించామని మహిళపై అసభ్యకరంగా ప్రయత్నించిన నేరంపై కూడా కేసు నమోదు చేశామని తిరుపతి డీఎస్పీ వెంకటనారాయణ తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులుతో పాటు నమోదు చేస్తామన్నారు. 4వ తేదీ సాయంత్రం తిరుపతి సాయి అనే రౌడీషీటర్ పరసాల వీధిలో ఉంటున్న రౌడీ షీటర్ పార్థు ఇంటికి వెళ్లి అతని భార్య లక్ష్మితో అసభ్యంగా ప్రవర్తించాడని ఆమె తన భర్తకు చెప్పడంతో ఈ ఘటనకు సంబంధించిన ఫిర్యాదు మేరకు రౌడీ షీటర్ సాయిపై మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నానామని తన స్నేహితులతో కలసి రేణుకమ్మ గుడి దగ్గర వెళుతున్న సాయి పై మద్యం మత్తులో ఉన్న పార్థు కత్తితో దాడి చేసాడు. ఈ ఘటనకు సంబంధించిన ఫిర్యాదుపై పార్థు పై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఈ రెండు ఘటనలకు సంబంధించిన ఫిర్యాదులపై ఇప్పటికే తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి తిరుపతి డిఎస్పి వెంకట్ నారాయణ పర్యవేక్షణలో వెస్ట్ సిఐ రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నారన్నారు.

## ఎస్ఐని కలిసిన టీడీపీ నాయకులు

**ఓజిలి, మేజర్‌న్యూస్:**

నూతనంగా విధుల్లో చేరిన ఓజిలి ఎస్ఐ కె. స్వప్నని ఓజిలి తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎస్ఐని శాలువా, పూలమాలతో సత్కరించారు. అభినందనలు తెలిపిన వారిలో ఓజిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యూనిట్ ఇంచార్జ్ కంకణాల ప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, కాటూరి వెంకటేశ్వర్లు, అట్ల మల్లిఖార్జున్, నన్నూరు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న బాలీవుడ్ కథానాయకుడు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామసమయంలో బాలీవుడ్ కథానాయకుడు తుషార్ కపూర్, బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్‌లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.

## పెద్దిరెడ్డి ఆర్థిక సాయం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్ద కొండామర్రి పంచాయతీ కోటూరు గ్రామానికి



చెందిన షాహిదాకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రూ. 10వేలు ఆర్థిక సాయం అందించారు. ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడినది ఈ విషయాన్ని సర్పంచ్ జయసుధ నాగ భూషణ రెడ్డి,ఎంపీటీసీ షాహీనా హస్సేన్‌లు కలిసి మాజీ మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. రూ. 10వేలు నగదును సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు నాగ భూషణ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, ఓబులేసు, హసేన్, మునిగిరిబాబు రెడ్డి, రబ్బాని, మహబూబ్ బాషా, రామ్ బాబు కలిసి అందజేశారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం



తనయుడు, ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్‌శ్రీ సోదరులు తెలుగుదేశం పార్టీ యువనాయకులు నెలవల రాజేష్ జన్మదిన వేడుకలను మండలంలోని చెంబదుపాలెం గిరిజనకాలనీలో స్థానిక టీడీపీ నాయకులు ముత్యాలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చేత కట్ చేపించి ఆయనను శాలువాతో సత్కరించి పూలమాలవేసి హృదయపూర్వక ఆత్మీయజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ యువ నాయకులు నెలవల రాజేష్ గిరిజన కాలనీ వాసులకు దుస్తులు పంపిణీ చేశారు. గిరిజనులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకొని రావాలని వారు గిరిజన వాసులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, సిద్దలయ్య నాయుడు, సూరి నాయుడు, సుందరయ్య, భగవాన్ దాస్, ఉపేంద్ర, చంద్రబాబు, రవి, మణి పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల కలయిక

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టిపేట గ్రామపంచాయతీ మేకలచిన్నేపల్లి జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 పదవతరగతి విద్యార్థులు శుక్రవారం గెట్ టూ గెదర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. విధ్యార్థినీ, విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి, బహుమతులు, పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువనాయకులు ప్రదీప్ రాజు, నారాయణరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నాగమల్లికను, ఇతర ఉపాధ్యాయ బృందాన్ని దుశ్శాలువతో సత్కరించారు. భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి 2006-07 బ్యాచ్ పదవతరగతి వారు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దాం

### జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ గురజాల చెన్నకేశవులునాయుడు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ మట్టితో చేసిన విగ్రహాలను పూజిద్దామని జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెన్నకేశవ నాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే తండ్రి గురజాల చెన్నకేశవుల నాయుడు, సోదరుడు గురజాల జీవన్‌తో కలిసి ప్రజలకు మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, జల కాలుష్యాన్ని నివారించడం కోసం ప్రజలు మట్టి వినాయక విగ్రహాలని పూజించాలని కోరారు. 2000 మట్టి విగ్రహాలను



ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, సీఎంఎం గోపి, ఏఈలు లోకేష్, రజని, నగరపాలక సంస్థ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## నారాయణ కళాశాల అధ్యాపకుడికి పీహెచ్‌డీ



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డి.రాజేష్ రెడ్డికి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం విశ్వవిద్యాలయం యూనివర్సిటీ, మధ్యప్రదేశ్, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ నుండీ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) పట్టా పొందారనీ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ సెక్రటరీ వై.వినయ్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ వి.రవి ప్రసాద్ తెలిపారు. డాక్టర్ రాజేష్ రెడ్డి, ప్రొఫసర్ ఇన్ ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం మాట్లాడుతూ తన థీసిస్ యొక్క శీర్షిక " విద్యుత్ ప్రవాహాన్ని నియంత్రించే పరికరాలను ఉపయోగించడం ద్వారా ప్రసార వ్యవస్థలలో విద్యుత్ నాణ్యత సమస్యలను తగ్గించడం" అని తెలియజేశారు. తాను పరిశోధన చేసి థీసిస్ సమర్పించినందుకు గాను పీహెచ్‌డీ పట్టాని ప్రదానం చేశారని తెలిపారు. ఈ పరిశోధనలో భాగంగా అధిక వోల్టేజ్ ట్రాన్స్మిషన్ లైన్లలో విద్యుత్ నాణ్యత మెరుగుదల, నిరంతర విద్యుత్ సరఫరా, స్థిరత్వం మెరుగుదల, స్థిరమైన వోల్టేజ్ సిస్టమ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన కళాశాల యాజమాన్యానికి, అధ్యాపకులకు, కుటుంబ సభ్యులకు, ప్రత్యేకంగా గైడ్ అయినటువంటి డాక్టర్ వికాస్ కుమార్ అహర్వాల్, ప్రొఫెసర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి.రవి ప్రసాద్‌మాట్లాడుతూ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, గూడూరు అధ్యాపకులకు పరిశోధన చేయటంలో సహాయ సహకారాలు అందించటమే కాకుండా సాధ్యమయినంత వరకు అన్ని వనరులు అందిస్తామని తెలుపుతూ డాక్టర్ డి.రాజేష్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## వినాయక ప్రతిమలు పంపిణీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పునబాక గ్రామానికి చెందిన యువత వినాయకుడి ప్రతిమలు యువత సొంత నగదులతో గ్రామస్తులకు పంపిణి చేశారు. శనివారం వినాయక చవితి సందర్భంగా ముందురోజు అనగా శుక్రవారం మండలంలోని పునబాక సచివాలయం నందు వినాయక స్వామి మట్టి ప్రతిమలను గ్రామస్తులకు అందచేశారు. యువత మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా గ్రామంలో ఉన్న ప్రతి మట్టి బొమ్మలను మాత్రమే ఉపయోగించాలని ఎలాంటి కెమికల్ ఉన్న పలు విధమైన రంగులతో కూడిన మట్టి బొమ్మలను ఉపయోగించరాదని యువత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు తాళ్ల యుగంధర్ గౌడ్, జనసేన యువనాయకులు తాళ్ల రెడ్డి శ్రీనివాస్, తాళ్ల పృథ్విరాజ్ గౌడ్, మల్లెమాల సుమన్ రెడ్డి, తాళ్ల నితిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టి వినాయ ప్రతిమలు పంపిణీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టివినాయకుని పూజిద్దాం. పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ఏకవీర సేవా ఫౌండేషన్, రాయలసిన రంగస్థలి సంయుక్త ఆధ్వర్యంలో గంగమ్మ ఆలయ వీధిలో శుక్రవారం సుమారు 500 మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రతాప్‌స్వామి మాట్లాడుతూ తొలిపూజ అందుకునే ఆదిదేవుడు, విఘ్నాలు తొలగించి శుభాలను కలిగించే వినాయకస్వామి పండుగను సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించి స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. మట్టి వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి, కార్యదర్శి కేఎన్.రాజా, కల్యాణి, ప్రవీణ్, సాయి, ముత్యాలరెడ్డి పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి కట్టమంచి చెరువు కట్టపై ఏర్పాట్లు పూర్తి

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వినాయక నిమజ్జనానికి సంబంధించి చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కట్టమంచి చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేసినట్లు సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఎంహెచ్వో డా.అనిల్ కుమార్ నాయక్ తెలిపారు. శుక్రవారం కట్టమంచి చెరువు వద్ద చెపట్టిన ఏర్పాట్లను నగరపాలక అధికారులతో కలిసి పరిశీలించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లు, ఉద్యోగులు, సిబ్బంది కేటాయింపు, విధుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. నిమజ్జనం సజావుగా సాగేందుకు వీలుగా కట్టమంచి చెరువు కట్టపైన ప్రత్యేక వేదిక నిర్మించారు. బారికేట్ల నిర్మాణం, లైటింగ్, నీటి సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. పెద్ద విగ్రహాలను నిమజ్జనం చేయడానికి వీలుగా రెండు పెద్ద క్రేన్లను అందుబాటులో ఉంచనున్నారు. ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను పూర్తి చేశారు. వినాయక చవితి రోజు నుంచి ఏడు



రోజులపాటు నిమజ్జనం సజావుగా సాగేందుకు వీలుగా ఉద్యోగులు, సిబ్బందిని నియమించారు. ఇంజనీరింగ్ విభాగం నుంచి కార్య దర్శులు, ఆపరేటర్లు, ఫిట్టర్లు, ప్రజారోగ్య విభాగం నుంచి కార్యదర్శు లు, మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులను షిఫ్టుల వారీగా విధులు కేటాయిం చారు. మెడికల్ క్యాంపు నిర్వహించనున్నారు. కట్టమంచి చెరువు కట్టపై నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నిమజ్జన కార్యక్రమాలు సజావుగా జరిగేలా నగర ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ రజని, శానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహ, సీఎం గోపి పాల్గొన్నారు.

**ప్రకటన**

చిత్తూరు జిల్లా, కుప్పం మండలం, కుప్పం పోస్టు, కుప్పం టౌన్, పాతపేట, డోర్ నెం.5/94 ఇంటిలో కాపురం ఉండు **లేట్ వి.రాజబహదూర్** కుమారుడు **వి.ఆర్. నటరాజన్** అను నాకు సంబంధించిన డాక్యుమెంట్ నెం.**3685/2010** గా భాగపరిష్కార పత్రం నందు పేజీ నెం.**20** తప్పిపోయినది. సదరు డాక్యుమెంటుకు సంబంధించిన 20వ పేజీ ఎవరికైనా, ఎక్కడైనా దొరికిన యెడల సెల్ నెం.**9963922002** కు సంప్రదించి నాకు అందించగలరు.



## మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే కురుగొండ్ల ఫైర్

**వెంకటగిరి మేజర్‌న్యూస్ :** వరదలు విజయవాడలో కొంత ప్రాంతాన్ని కుదిపేసింది అని వరదనీటితో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవంతో ప్రజలను ఆదుకున్నాడు. రాత్రి, పగలు తేడాలేకుండా వరద ప్రాంతాల్లో సహాయక చర్యల్లో సీఎం పాల్గొన్నారు అని అన్నారు.నిన్నటిరోజున సాయంత్రానికి విజయవాడలో ప్రశాంత వాతావరణం ఏర్పడింది అని తెలియజేసారు.వరదల్లో జగన్మోహన్ రెడ్డి ఎదో అలా పోయి ఇలా వచ్చేసాడు.ప్రజలు కష్టాల్లో ఉన్న సమయంలో రాజకీయం చేస్తున్నాడు అని అన్నారు. గతంలో పైన నీలా హెలికాప్టర్ లో తిరగడం కాదు. క్రింద తిరిగితే ప్రజల కష్టాలు తెలుస్తుంది అని అన్నారు.మా నాయకుడు ప్రజల కష్టాలు చూసి కన్నీళ్లు పెట్టుకున్నాడు అని గుర్తుచేసారు. వాగుకి, నదికి తేడా నాలెడ్జ్ తెలియని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఏద్దేవా చేసారు. ఇకనైనా ఇలాంటివి పనికిమాలిన రాజకీయాలు మానేయాలని కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక దశలోని క్యాన్సర్‌ను గుర్తించి వారికి త్వరగా నిర్ధారణ పరీక్షలు చేయండి

**చిత్తూరు జిల్లా జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు జరిగిన చిత్తూరు జిల్లా జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి తిరుపతి జిల్లా పరిధిలో క్యాన్సర్ స్క్రీనింగ్ గూర్చి వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు పలు ప్రశ్నలు సంధించారు. వైద్య ఆరోగ్య శాఖ వారు ఇచ్చిన లెక్కల ప్రకారం 77,717 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేశామని 190 మందికి క్యాన్సర్ నిర్ధారణ అయిందని వారు జడ్పీ సమావేశంలో ఇచ్చిన డ్యాకుమెంటులో పొందుపరిచ బడింది. ఈ సమావేశంలో ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రాథమిక దశలోని క్యాన్సర్ ను గుర్తించి పరీక్షలు వారికి త్వరగా నిర్ధారణ పరీక్షలు చేయండి అని తెలిపారు.అలాగేమాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేత్రుత్వంలోని గత ప్రభుత్వ హయాంలో దేశంలోనే మొట్ట మొదటగా మన రాష్ట్రంలో తిరుపతి జిల్లాలో రెండు "పింక్ బస్సుల"లో క్యాన్సర్ స్క్రీనింగ్ ల్యాబ్ లు ఎర్పాటు చేయబడిందని వీటి ద్వారా ఆయా ప్రాంతాలలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. అల్ట్రా సౌండ్, ల్యాబ్ టెస్ట్ వంటి పరీక్షలు స్విమ్స్‌తో అనుసంధానం చేయబడిందని అన్నారు. 19 ప్రైమరీ హెల్త్ సెంటర్ల పరిధిలో 2,70,234 మంది ఉండగా ఎం.ఎల్.హెచ్.పి ల ద్వారా 1,76,776 మందిని సర్వే చేసారని అందులో 78,847 మందికి క్యాన్సర్ పాజిటివ్ లక్షణాలు ఉన్నాయని గుర్తించడం జరిగిందని అన్నారు. ఇందులో క్యాన్సర్ నిర్ధారణ కోసం "పింక్ బస్సు" వద్దకు తీసుకు రాబడినవారు 8053 అని అందులో 929 మందికి క్యాన్సర్ ఉందని నిర్ధారణ అయిందని అన్నారు. కానీ "పింక్ బస్సు" వద్దకు నిర్ధారణ పరీక్షలకు తీసుకు రావలసిన వారు సుమారు 70 వేల మంది ఉన్నారని వారిని "పింక్ బస్సు" వద్ద స్క్రీనింగ్ చేసినట్లుయితే మొదటి దశలోనే క్యాన్సర్ గుర్తించి చికిత్స అందించడం వలన క్యాన్సర్ బారిన పడ్డ వారిని కాపాడవచ్చని ఎంపీ గురమూర్తి అన్నారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన 929 మందిలో స్విమ్స్ హాస్పిటల్‌లో రకరకాల క్యాన్సర్ తో 250 మంది చికిత్స పొందుతున్నారని అన్నారు.

ఎందుకు అధికారులతో సమన్వయం చేసుకొని సరైన డేటాని పొందు పరచడం లేదని అధికారులని నీలదీశారు. ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ లక్షణాలను గుర్తింపబడిన అందరికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడంలో ఎందుకు జాప్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. అలాగే క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి ప్రతి ఒక్కరికి చికిత్స అందేలా చేయాలని వారిని కోరారు. క్యాన్సర్ వలన దేశంలో ప్రతి యేటా 9,16,000 వేల మంది మరణిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## సత్య వేడు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జిగా మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు పేరు పరిశీలన

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ఎస్సీవి నాయుడు సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్‌గా నియమించడానికి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. ఎస్సి వి నాయుడుకు గతంలో తెలుగుదేశం పార్టీలో సత్యవేడు నియోజకవర్గం ఇన్చార్జిగా పలు దపాలు పనిచేశాడు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు. ఎంపీలు, జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలు గెలుపు కొరకు ప్రతినిత్యం కృషి చేశాడు. సత్యవేడు ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే ఎస్సి వి



నాయుడును కలిసి ఆశీస్సులు తీసుకోవాల్సిందే. లేనిపక్షంలో ఏ పార్టీ అయినా ఓటమి ఖాయమనే ఆ ప్రాంత ప్రజలు చెబుతారు. ప్రస్తుత సత్యవేడు శాసనసభ్యులు ఆదిమూలంపై లైంగిక వేధింపులు తెలుగులోకి రావడంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం సస్పెండ్ చేయడం జరిగింది. కనుక ప్రస్తుత పరిస్థితులలో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు ఇన్చార్జి బాధ్యతలు అప్పజెప్పి పార్టీని కాపాడుకోవాలని పరిశీలిస్తున్నట్లు పలువురు తెలుగుదేశం నాయకులు తెలిపారు.

## చిత్తూరు పార్లమెంటు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**- విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలి - ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు**



**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** వినాయక చవితి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావుగారు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో. అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా, ఆనందంగా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా సహజ సిద్ధంగా మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా చిత్తూరు జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు : అదనపు కమిషనర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిర్వహించే నిమజ్జోత్సవానికి వినాయక సాగర్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ, పోలీసు, ఫైర్, ఇతర విభాగాల అధికారులతో కలిసి వినాయక సాగర్‌లో జరుగుతున్న ఏర్పాట్లను అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని చవితి వేడుకలను, నిమజ్జనంను విజయవంతం చేయాలన్నారు. నిమజ్జనానికి వచ్చే వాహనాలు అన్ని క్రమపద్దతిలో వచ్చేలా చర్యలు చేపట్టాలని అన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో కొలను వద్ద గజ ఈతగాళ్లు జాగ్రత్తగా ఉండాలని, భక్తులు,ప్రజలు కొలను లోనికి వెళ్లకుండా చూడాలన్నారు. సాగర్ అంతా శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని పారిశుద్ధ్య అధికారులను ఆదేశించారు. తెప్పలను మరోసారి పరిశీలించాలన్నారు. సామియానా తదితరాలు ఏర్పాటి చేయాలని అన్నారి. విద్యుత్ దీపాలు మరిన్ని ఏర్పాటు చేయాలాని అన్నారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో క్రేన్ల ద్వారా విగ్రహాలను త్వరగా పూర్తి చేసేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి. రామకృష్ణ ఆచారి, సి ఐ రామ్ కిషోర్, డి. ఈ. విజయకుమార్ రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ సుమతి, నిమజ్జన కమిటీ, తదితరులు ఉన్నారు.

## మట్టి వినాయకున్ని వాడుకుందాం : ఎంపీ గురుమూర్తి



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి వినాయక నిమజ్జన కమిటీ ఆదర్వంలో నిర్వహించిన సమావేశంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి ఏమాత్రం హాని కలిగించని మట్టి విగ్రహాలను మాత్రమే పూజించుదామంటూ విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రజలందరూ భక్తి శ్రద్దలతో ఘనంగా వినాయకచవితి జరుపుకోవాలని అన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా పర్యావరణ హితంగా పండుగను చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందరికీ ముందస్తు వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఐక్యతతో అభివృద్ధిని సాధించండి

**: ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ దేవేంద్ర నాథ్ రెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఒక సంస్థను స్థాపించి అందులోని సభ్యులు ఐక్యతతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఎం.దేవేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎలక్ట్రాన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ట్రిబుల్ ఈ విభాగం సంఘాన్ని ప్రారంభించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, సంబంధిత విభాగం పూర్వ విద్యార్థులు, పరిశోధకులు కార్యక్రమాలలో పాల్గొని ఐక్యత ద్వారా వివిధ ప్రయోజనాలను పొందాలని సూచించారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మల్లికార్జున, ఆచార్య విసి వీరారెడ్డి, కోఆర్డినేటర్, ప్రెసిడెంట్ డాక్టర్ డి హిమబిందు, ఉపాధ్యక్షురాలు డి నిర్మిత కార్యదర్శి పూజశ్రీ, జాయింట్ సెక్రటరీలు జి జస్వంతి, కే సింధు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## కమ్యూనిటీ స్కూల్స్ ప్రారంభం

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం పరధిలో రీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో లీటరసీ ఇండియా ట్రస్ట్ వారి సౌజన్యంతో 10 కమ్యూనిటీ స్కూల్స్ ప్రారంభం. ఈ పాఠశాలల ద్వారా వయోజనులకు విద్యతో పాటు, సామజిక సమస్యలపై, ఆరోగ్య పరిస్థితులపై అవగాహనా కల్పించడం మాత్రమే కాకుండా వారి అభివృద్ధికి కూడా కృషి చేస్తామని సంస్థ డైరెక్టర్ స్టీఫెన్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతినిధులు, జిల్లా కోఆర్డినేటర్ కోదండపాణి, కృష్ణమూర్తి, వెంకరేశ్వర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జనసేన బ్యానర్‌ని చింపేసిన దుండగులు....

**- కాణిపాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం పరిసరాల్లో ఉన్న అగరంపల్లి జడ్పీ హైస్కూల్ వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జనసేన నాయకులు వేసిన బ్యానర్‌ని గుర్తు తెలియని దుండగులు చింపేశారు. దీనిపై స్థానిక సీఐ, ఎస్ఐకి జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. దీనిపై జనసేన నాయకులు మహేష్ స్వేరో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బ్యానర్ చింపేసిన దుండగులను ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించే వరకు వదిలేది లేదన్నారు. ఇలాంటి చిల్లర పనులు చేసే వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని స్థానిక ఎస్సై, సీఐకి లిఖిత పూర్వక ఫిర్యాదు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చైతన్య, శ్రీకాంత్, అశోక్, తేజ, చంద్ర, భరత్, మిథున్, తదితరులు పాల్గొన్నార



# జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి

**- జెడ్ పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు**
**- ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా 100 రోజుల ప్రణాళికలో ఇళ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు చేపడుతున్నాం - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు సమిష్టిక కృషి చేస్తామని జిల్లా పరిషత్ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ సమావేశపు మందిరం నందు జెడ్ పి ఛైర్మన్ అధ్యక్షతన ప్రారంభం కాగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ విచ్చేయ గా వీరితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విధ్యాధరి, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్‌లతో పాటు తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీలు భరత్, చంద్ర శేఖర్ రెడ్డి, చంద్రగిరి, జీడి నెల్లూరు, తిరుపతి, పూతలపట్టు శాసనసభ్యులు పులివర్తి నాని, డా.థామస్, ఆరణి శ్రీనివాసులు, కె.మురళీమోహన్‌లు పాల్గొన్నారు. ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో చిత్తూరు జిల్లాను ప్రగతి పథంలో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా విధులు మంజూరు చేయడం జరిగిందని, అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు పరిచే విదంగా చిత్తూరు అన్నమయ్య తిరుపతి జిల్లా కలెక్టర్లు కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా 100 రోజుల ప్రణాళికలో ఇళ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు చేపడుతున్నామని తెలుపారు. ప్రభుత్వం తీసుకొనివచ్చిన నూతన ఇసుక విదానం-2024 మేరకు జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఇసుక స్టాక్ యార్డుల నుండి ఇప్పటి వరకు 70 వేల మెట్రిక్ టన్నులు వినియోగదారులకు అందించడం జరిగిందని 2 డిపోల యందు 1,13 వేల టన్నుల ఇసుక జిల్లాలో అందుబాటులో ఉందని కమర్షియల్ వినియోగానికి కాకుండా ఇసుక వినియోగ దారులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుపతి ఎంపీ మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణకు సంబంధించి పింక్ బస్సు ద్వారా ప్రాథమికంగా పరీక్షలు నిర్వహించిన వారికి వ్యాధి నిర్ధారణ తరువాత దాని నుండి బయట పడేందుకు పూర్తి వైద్య సేవలు అందించాలని సభ దృష్టికి తీసుకొని వచ్చారు. పింక్ బస్సు ద్వారా వ్యాధి నిర్ధారణ చేసిన వారికి మెరుగైన వైద్య సేవలు అంధిస్తున్నామని తిరుపతి డిఎంహెచ్ఓ శ్రీహరి వివరించారు. జిడి.నెల్లూరు ఎమ్మెల్యే డా. థామస్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని పిహెచ్‌సిలలో పని చేసే డాక్టర్లు ఆలస్యంగా రావడం మధ్యాహ్నం మూడు గంటల కల్లా వెళుతున్నారని, ఏదైనా ఆరోగ్య సమస్యల తో ప్రజలు వస్తే సిఎంసి కి వెళ్లాలని రోగులను పంపిస్తున్నారని తెలిపారు. పీహెచ్‌సిలలో ల్యాబ్ సరిగా పనిచేయడం లేదని ఇందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. మండల, నియోజకవర్గ స్థాయి లో డ్రిప్ ఇరిగేషన్, ఉద్యాన పంటల సాగు పై రైతులకు అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఉపాది హామీ పథకానికి వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేయాలని సభ్యులు కోరారు. నియోజకవర్గం లో యువతకు ఉపాధి లేక చెన్నై, బెంగుళూరు కు వెల్లుతున్నారని జి డి నెల్లూరు, పూతలపట్టు, చిత్తూరు నియోజకవర్గాల పరిధిలో పరిశ్రమల హబ్ ఏర్పాటు చేయాలని, పరిశ్రమ లకు ఏర్పాటు కు అవసరమైన భూమిని అందజేయడం జరుగుతుందన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ పాకాలలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని, ఏదైనా చిన్న సమస్య వస్తే కొత్త కోటకు వెళ్ళవలసి వస్తుందని తెలిపారు. పూతలపట్టు నాయుడుపేట హైవేకి సంబంధించి తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగు తుంటాయని, హైవే పక్కన ఆసుపత్రి ఏర్పాటు చేసి, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో టీచర్ల సర్దుబాటుకు సంబందించి ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మండలాన్ని యూనిట్‌గా తీసుకొని ఉపాద్యాయుల సర్ధుబాట్లు చేయడం జరిగిందని. ఇంకా అవకాశం ఉన్నచోట చర్యలు తీసుకుంటామన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీమోహన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బోర్లు వేయడం జరిగిందని కాని దానికి విద్యుత్ కనెక్షన్ లేక నిరుపయోగంగా ఉన్నాయని వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. బంగారుపాలెం మండలంలో భారీ వాహనాల ద్వారా మట్టి తరలించడం వల్ల గ్రామీణ రోడ్లు పాడవడంతోపాటు చెరువు కట్టలు పాడుఅవుతున్నాయని, రాబోయే రాబోయే వర్షాలు ఎక్కువగా పడితే గ్రామాలు మునిగిపోయే పరిస్థితి ఉన్నదని, మట్టిని తరలించే వారిపై విచారణ చేపట్టే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. కలుషిత నీరు తాగడంతో డయేరియా కారణంగా 400 కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమై పనిచేయడంతో సమస్య పరిష్కారమైనదని, నీరు కలుషితం కాకుండా పైప్‌లైన్‌ను సక్రమంగా ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో గతంలో మంజూరు చేసిన 20,534 గృహాలకు సంబంధించి ఎక్కడెక్కడ ఉన్నాయి ఎవరెవరికి ఇచ్చారన్న వివరాలు అందజేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారి అందజేయాలని తెలిపారు. తొండవాడలో భూ సేకరణలో అవకతవకలు జరిగాయని బినామీల పేర్లతో గతంలో ఇండ్లు మంజూరు చేశారని, వీటన్నింటినీ పరిశీలించాలని, 15వ ఫైనాన్స్ కింద మంజూరు కాబడ్డ నిధులను ప్రయారిటీ ప్రకారం పెండింగ్ బిల్లులను కూడా మంజూరు చేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. ఈ అంశాలపై ఛైర్మన్, కలెక్టరు స్పందిస్తూ ఆర్థిక సంఘం నిధులను ప్రయారిటీ ప్రకారం పెండింగ్ బిల్లులను కూడా మంజూరు చేయాలని ఆదేశాలిచ్చామన్నారు. సమీక్షా సమావేశంలో చర్చించిన అన్ని అంశాలపై తగు ఆదేశాలు సంబంధిత శాఖలు ఇవ్వడం జరుగుతుందని, జిల్లాను అభివృద్ధి పథంలో పయనింప చేసేందుకు ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ముందుకు వెళ్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్‌పి వైస్‌ఛైర్మన్ రమ్య, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, జెడ్‌పి సిఈఓ గ్లోరియా, తిరుపతి డి ఆర్ ఓ పెంచల కిషోర్, జెడ్ పి టి సి లు, ప్రత్యేక ఆహ్వానితులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా కు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన సంబందించిన శాఖల అధికారులు పాల్గొన్నారు.








## భావితరాలకు సహజమైన వనరులను అందిద్దాం

**: డీన్ డాక్టర్ ఎంవి రమణ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మానవునికి ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులను సద్వినియోగం చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకుంటూ భావితరాలకు సహజమైన వనరులను అందిద్దామని శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంవి రమణ పిలుపునిచ్చారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం వనరుల సుదీర్ఘమైన జీవితానికి అనే అంశంపై కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుంచే తమకు అందుబాటులో ఉన్న సహజ వనరులను పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలన్నారు. తద్వారా ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని సహజ వనరులను బాధ్యతతో వినియోగించుకుని భావితరాలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుకునేందుకు కట్టుబడి ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ వి శైలజ, డాక్టర్ పి శాంతి, డాక్టర్ పి గణేష్ కుమార్ డాక్టర్ బి రమణమూర్తి, డాక్టర్ ఏ లావణ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## సి.రామపురం రోడ్డులో అన్ని అవస్థలే...

**- సి రామాపురంలో మురుగు నీరు రోడ్డుపైన తిష్ట ...**
**- ప్రమాదాలకు నిలయంగా రోడ్డు దుస్థితి...**
**- నడవాలంటే నరకాన్ని చూస్తున్న ప్రజలు..**
**- పట్టించుకోని సంబంధిత అధికారులు...**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** కాలువలు నిర్మించారు కానీ, వెలు పలికి వెళ్లే మార్గం ఏర్పాటు చేయటం మరిచారు. గ్రామంలోని అన్ని ఇండ్ల నుంచి డ్రైనేజ్ కాలువల ద్వారా నీరు ప్రవహించి ఇండియన్ బ్యాంక్ పాత భవనం ముందు రోడ్డు పైకి వచ్చి చిన్నపాటి గుంటగా మారిపోతోంది.దానికి వర్షపు నీరు కూడా తోడవడంతో రాకపోకలకు ఎంతో సమస్యగా మారుతుంది.డ్రైనేజ్ నీటితో పూర్తిగా దుర్గంధ భరితంగా మారింది. వాహనదారులు అదమరిస్తే అదుపుతప్పి కింద పడుతున్నారు.రోడ్డు పక్కన నడిచి వెళ్లే ప్రయాణకుల బట్టలు వాహనాల ద్వారా వెదజల్లే నీటితో పూర్తిగా పనికి రాకుండా పోతు న్నాయి. గత ప్రభుత్వ హయాంలో అధికారుల అనాలోచిత కారణం గానే కాలువలు ఏర్పాటు చేసిన ఆ నీరు వెలుపలకు వెళ్లడానికి మార్గం ఏర్పాటు చేయకపోవడంతో ఈ విధంగా గ్రామంలోని ప్రధాన రహదారిలో మురికి నీరు చేరి రోజురోజుకు దుర్గంధ భరితంగా మారి ప్రజలను ఇబ్బంది పెడుతూ ఉంది. అధికారులు పాలకుల ఒత్తిడికి తలవగ్గి ఈ సమస్యకు కారకులయ్యారని స్థానికులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. ఇల్లు చూస్తేనే ఇల్లాలు గుణగణాలు చెప్పవచ్చు అన్నట్లు రామచంద్రాపురం మండలానికి తలమానికమైన సి రామాపురం మేజర్ పంచాయతీలో ఈ విధంగా ప్రధాన రహదారి మురికి నీటితో నిండిపోవడం మండల స్థితిగతులకు అడ్డం పడుతూ ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గత పాలన సమయంలో అధికారుల నిర్లక్ష్యం ఇప్పటికీ సిరామపురం వాసులను వెంటాడుతూనే ఉందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గతంలో చేసిన తప్పిదాలను సరిదిద్దాలని కోరుకుంటున్నారు. డ్రైనేజ్ కాలువల నుంచి మురికి నీరు వెలుపలకు వెళ్లే మార్గాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందంటున్నారు.

## 13న పచ్చికాపలం వారపు సంత వేలం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**
మండలంలోని పచ్చికాపలం వారపు సంతకు ఈనెల 13న ఉదయం 11 గంటలకు గ్రామ సచివాలయం వద్ద వేలంపాట నిర్వహించనున్నట్లు డి డి ఓ మోహన్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఆసక్తి గలవారు 20 వేలు రూపాయలు ధారావత్తు చెల్లించి సర్కారు వారి పాటలో పాల్గొనవచ్చునని తెలిపారు. సర్కారు పాట 80 వేలుగా నిర్ణయించడం జరిగిందని, ప్రజలు దీనిని గమనించాలన్నారు.

# యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శిగా పూల వెంకటాద్రి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శిగా పూల వెంకటాద్రిని నియమించినట్లు జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పూల వెంకటాద్రి మాట్లాడుతూ యాదవ్ హక్కుల సమస్యలపై వంచన లేకుండా పోరాడుతానని, అలాగే సంక్షేమం అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.

# శ్రీకాళహస్తి పట్టణం గురుకులానికి బ్లీచింగ్ వితరణ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కాసాగార్డెన్ బాలికలు గురుకులానికి పలువురు దాతలు శుక్రవారం బ్లీచింగ్ వితరణ చేశారు. పరిసరాలు పరిశుభ్రత, దోమలు నివారణ నిమిత్తం పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ భార్గవమూర్తి, పాత్రికేయుడు చుక్కల సుబ్బారావు, రఘు గురుకుల్ ఏడాదికి సరిపడా రెండు బస్తాల బ్లీచింగ్ ను ప్రిన్సిపాల్ ప్రభావతికి అందజేశారు. విద్యార్థినులు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గురుకులానికి స్వచ్ఛందంగా బ్లీచింగ్ వితరణ చేసిన దాతలకు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాతావరణ ఆధారిత పంటలపై రైతులకు అవగాహన



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని ఉర్ల ఓబనపల్లి గ్రామంలో రైతులకు జిల్లా వనరుల కేంద్రం చిత్తూరు సహాయ వ్యవసాయ సంచాలకులు టీవీ నాగపద్మిని, శాస్త్రవేత్త బి. సంధ్యారాణి ఆధ్వర్యంలో వాతావరణ ఆధారిత పంటలు సాగు, ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్షల ఆధారిత ఎరువులు సాగు, అడవి పందుల యాజమాన్య పద్ధతులపై రైతులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తధనంతరం రాగి,సామ, చామంతి మొక్కల రైతుల పొలాలలను సందర్శించి తగిన సలహాలు సూచనలను రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ శ్రీనురంగ, ఆర్ ఎస్ కె సిబ్బంది మురుగ నాయక్, శశికళ, రైతులు పాల్గొన్నారు.

# పంట రక్షణ పై శిక్షణ, పొలం సందర్శన



**గుడుపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని కనమన పల్లి రైతు సేవా కేంద్రంలో వాతావరణ ఆధారిత పంటల సాగు, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం, భూసారపరీక్షల ఆధారిత ఎరువుల వాడకం, అడవి పందుల యాజమాన్యం, వివిధ పంటలలో పాంటించ వలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమాన్ని చిత్తూరు జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు టి.వి. నాగపద్మిని, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త బి. సంధ్య రాణి నిర్వంచారు . ఈ శిక్షణా కార్యక్రమంతో పాటు వరి, రాగి, వేరుశనగ పొలంబడి, చామంతి తోటలను సందర్శించి తగిన సూచనలు తెలియ జేసినారు. మండల వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాలు సాగును ప్రోత్సహించాలని, ప్రకృతి వ్యవసాయన్ని పాటించాలని కోరారు, ఈ కార్యక్ర మంలో గ్రామ ప్రజాప్రతినిధులు, ఆర్.ఎస్. కె సిబ్బంది నవీద్, రైతులు పాల్గొన్నారు.

# ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ మండల విద్యాశాఖ అధికారికి ఘన సన్మానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక హిందూ ముస్లిం కళ్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి విజయ కుమార్ సమాజంలో ఉపాధ్యాయుల సేవలను వివరించారు. వివిధ క్రీడల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. జిల్లాస్థాయిలో ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా రెండు సార్లు ఎంపికైన విజయకుమార్ వ్యక్తిత్వాన్ని వర్ణిస్తూ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గంగమాంబాపురం ఉపాధ్యాయులు,ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు మరియు శ్రీ శ్రీ కళావేదిక చిత్తూరు జిల్లా అధ్యక్షులు కరణం గిరిబాబు ఒక మంచి కవితను రచించి వారికి అంకితం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-మనోజ్ కుమార్, సోదర ఉపాధ్యాయ సంఘాల నాయకులు హేమచంద్రారెడ్డి , కిరణ్ కుమార్ , రాబర్ట్ జయశీలన్ , గురుమూర్తి మరియు ఉపాధ్యాయులు మరియు సీఆర్పీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకాయి పరిష్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహిళలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి టీకాయి పరిష్కరిస్తుందని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.కే.హైమావతి అన్నారు. పెరుమాళ్ళపల్లిలో శుక్రవారం గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్, హెచ్‌పివి టీకాపై ఎస్ హెచ్ జి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రుతుచక్రం అంటే ఏంటి, ఆ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న విషయాలపై మహిళలకు తెలియజేశారు. రుతుచక్రం సమయంలో ఖచ్చితమైన జాగ్రత్తలు, మంచి ఆహార అలవాట్లను అలవర్చుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఇది తెలియక చాలా మంది అమ్మాయిలు మహిళలు వివిధ ఆరోగ్య సమస్యలను తెచ్చుకుంటున్నారన్నారు. అలాగే మహిళలలో అధికంగా మరణానికి దారి తీసే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారపు క్యాన్సర్ నివారణ దేశీయంగా రూపొందించిన హెచ్ పి వి టీకా అందుబాటులో ఉందన్నారు. ఈ టీకాను 9 నుంచి 18 సంవత్సరాలు వయసు ఉన్న బాలికలకు ఇప్పించాలన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఏటా సుమారు లక్షకుపైగా కొత్త కేసులు నమోదు అవుతున్నాయి. ప్రధానంగా రొమ్ము, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ మహిళల పట్ల శాపంగా మారుతుందన్నారు. గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణకు హెచ్పివి టీకా ఒక్కటే పరిష్కారం మార్గమని, ఈ విషయాన్ని మహిళలందరూ గుర్తించి హెచ్పివి టీకాను వేయించమని మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం సిబ్బంది డాక్టర్.ఎం.ఇంద్రాణి వీ.ప్రీతి, సురేష్ రెడ్డి, సంఘమిత్ర రజిని, మహిళలు పాల్గొన్నారు.



# వినాయక చవితి వేడుకల్లో నిబంధనలు పాటించాలి

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు**
**- వినాయక చవితి వేడుకలకు అనుమతులు తప్పనిసరి**
**- సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ**

**తడ, మేజర్ న్యూస్:** వినాయక చవితి వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ తెలియజేశారు. శుక్రవారం తడ పోలీస్ స్టేషన్ వద్ద తడ మండల గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సీఐ మురళీకృష్ణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చవితి వేడుకల్లో పోలీసుల నిబంధనలు అతిక్రమించి ఎవరైనా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక చవితిని నిర్వహించే కమిటీ సభ్యులు బలవంతపు వసూళ్లకు పాల్పడరాదన్నారు. ఉత్సవాల్లో ఆశీల్లనృత్యాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. విగ్రహాల ఏర్పాటు చేసే ప్రదేశంలో మైక్ సెట్లు ఏర్పాటు చేయాలంటే పోలీసులు, విద్యుత్, పంచాయతీ, అగ్నిమాపక శాఖ ల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సింగల్ విండో విధానం ద్వారా అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పండుగలు ముసుగులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎటువంటి అల్లర్లు సృష్టించిన ఘర్షణకు పాల్పడిన ముందుగా కమిటీ సభ్యులను బాధ్యులను చేస్తూ వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు ఎటువంటి స్పీకర్లను ఉపయోగించరాదని అన్నారు. రాత్రి సమయాల్లో మండపాల వద్ద కమిటీ సభ్యులు కచ్చితంగా ఉండాలని సూచించారు. ఊరేగింపులో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించకూడదని కమిటీ నిర్వాహకులు జాగ్రత్త తీసుకోవాలన్నారు. సాంప్రదాయం భక్తితో వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరు నిర్వహించుకోవాలని సూచించారు. సీఐ మురళీకృష్ణ తో పాటు ఏఎస్సైలు శ్రీ కుమార్ రెడ్డి, రాఘవులు, నారపరెడ్డి మరియు హెడ్ కానిస్టేబుల్ నారయ్య, కానిస్టేబుల్స్ వై విజయ్ కుమార్, నాగరాజు ,వై నాగార్జున ఉన్నారు.



# గుండె పోటుతో తెలుగుదేశం కార్యకర్త మృతి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దుర్గస ముద్రం గ్రామపంచాయతీకి చెందిన తెలుగుదేశం కార్యకర్త హస్సేన్ (50) గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి బంధువుల కథనం మేరకు మృతుడు తన సొంత పనుల నిమిత్తం తన ద్విచక్రవాహనం పై వెళ్ళి వస్తూ మద్య లో వర్షం పడుచుండటంతో బండి ఆపి అలాగే కుప్పకూలాడని,వెంటనే ప్రవేటు వాహనంలో చౌడేపల్లి ఆసుపత్రికి తరలించారు. విధులలో ఉన్న డాక్టర్ నవీన్ పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారని మృతుడి బంధువులు తెలిపారు.

# మట్టివిగ్రహాలు పంపిణీ

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మట్టి వినాయకులను పూజిద్దాం, పర్యావరణాన్ని కాపుడుదాం అనే నినాదంతో హర్షల్ ఫౌండషన్స్ మరియు జెడి ఫౌండషన్స్ సంయుక్తంగా పర్యావరణాన్ని కాపాడాలనే సంకల్పంతో తమ వంతు బాధ్యతగా గత ఏడు సంవత్సరాల నుండీ ప్రతీ ఏటా వేల సంఖ్యలో మట్టి వినాయకుల ప్రతిమలను తయారుచేపించి చౌడేపల్లి పట్టణంలో ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపిన సభ్యులు ప్రకృతి హితం కోసం మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని పరిరక్షణ చేసుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో అమరవాణి ఫోటో స్టూడియో అధినేత హరి,తాళ్ళపాక రోహిణి తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితుల విరాళం పంపిణీ

**పలమనేరు మేజర్ న్యూస్ :** విజయవాడ నందు సంభవించిన వరద విపత్తును అధికమించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయక చర్యలకు మద్దతుగా పలమనేరు పరిరక్షణ సమితి, ఏపీఎన్జీజీవోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 67 మంది సభ్యుల సహకారంతో దాతలు అందించిన 1 లక్ష 1 వెయ్యి 6 వందల 16రూపాయలను ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి స్థానిక స్టేట్ బ్యాంక్ నందు శుక్రవారం జమ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్జీవో హెూం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... బాధిత కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. విపత్తు వల్ల చిద్రమైన ప్రజా జీవనం పునరుద్ధరణ ప్రభుత్వానికే కాక సమాజంలో ప్రతి పౌరుడు సామాజిక భాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం పిళ్ళై, ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు, పిపిఎస్ కార్యదర్శి నరసింహులు, ఎన్జీవో కార్యదర్శి జయమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీ పతి యాదవ్, గ్రామ వార్డు సచివా లయ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడం హరి,జిల్లా అధ్యక్షుడు రమణ, గంగవరం మండల అధ్యక్షుడు దామోదర్ నాయుడు, పిపిఎస్ సభ్యులు వి కుమార్, సన్నీరాజు, నారాయణ, దొర స్వామి నాయుడు, పొన్నుమడి, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తిలో ఖైరతాబాద్ వినాయకునిలా వినాయక ప్రతిమ చేయిస్తా

**- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రైవేట్ కల్యాణ మండపంలో వినాయక చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సురేంద్ర కుమార్ రెడ్డి వినాయక ప్రతిమలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ సురేంద్ర కుమార్ రెడ్డి ఇలా ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూ, యువత ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగ వినాయక చవితి సందర్భంగా వారికి వినాయక ప్రతిమలు పంచడం చాలా గొప్ప గుణమని వారికి ధన్యవాదములు తెలిపారు. వచ్చే ఏడాది నుంచి శ్రీకాళహస్తి లో కూడా ఖైరతాబాద్ వినాయకుని వాలే వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సురేంద్ర కుమార్ వినాయక స్వామి ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా సరస్వతి శిశు మందిరం పాఠశాలలో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించగా. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. శ్రీ సరస్వతి శిశుమందిరం సహకార దర్శి రొటేరియన్ డాక్టర్ బండి శ్యామ్ సుందరరావ పాల్గొని ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రు లను గౌరవించిన విధంగానే గురువుల్ని గౌరవించాలని. క్రమశిక్షణతో కూడిన విద్యను గురువుల దగ్గర నుంచి నేర్చుకోవాలని తద్వారా ఉన్నత స్థితికి రావాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మురళి నాయుడు, సనత్ కుమార్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, ప్రధానాచార్యులు రంగనాయకులు, ఉపాధ్యాయునులు. విద్యార్థునులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**గూడూరు, మేజర్‌న్యూస్:** మట్టి వినాయకుడిని పూజించడం అంటే ప్రకృతిని ఆరాధించడమేనని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షనకు కృషి చేయాలని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జనసేనా నాయకులు ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణ చేయాలనే ఉద్దేశంతోనే డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సూచనలతో మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుండే పర్యావరణ పరిరక్షణపై పిల్లలకు తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని కోరారు. రోజురోజుకీ పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని మట్టి వినాయకుని ప్రతిమలు పూజించడం ద్వారా, నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణంలో ఇబ్బందులు తలెత్తవన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమల పై అవగాహన కల్పించి పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యత నిర్వర్తించాలని, కులమతాలకతీతంగా అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పీఓసీ మోహన్, కార్యదర్శులు ఉప్పు సాయి కిరణ్, మట్టింపాటి సనత్, నాయకులు కార్తీక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఈఓని కలిసిన జనసేన నాయకులు



ఐరాల, మేజర్‌న్యూస్: స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దేవస్థాన ఈఓ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురు ప్రసాద్‌ని జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో, ఐరాల మండల కార్యదర్శి చైతన్యకుమార్, శ్రీకాంత్, తేజ, భరత్, చంద్ర, మిథున్ సాయి తదితరులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో మాట్లాడుతూ సుదీర్ఘ అనుభవం ఉన్న పట్టెం గురు ప్రసాద్ కాణిపాకం ఈవోగా రావడం మంచి పరిణామమని ఆయన ఆధ్వర్యంలో కాణిపాక దేవాలయం, బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరగాలని, కాణిపాక దేవస్థానం మరింత రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ఉన్నారని తెలిపారు. దేవస్థాన సిబ్బందికి, దేవస్థాన అభివృద్ధికి జనసేన పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

## టీడీపీ కార్యకర్త వెంకటరమణకు శ్రద్ధాంజలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం మేర్లపాక గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు కార్యకర్త తిరుమల శెట్టి వెంకటరమణ ఇటీవల ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వారి మృతదేహానికి వారి స్వగ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పూలమాలవేసి శ్రద్ధాంజలి అర్పించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి పార్టీ మీకు అన్ని విధాల అండగా ఉంటుందని రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి. పార్టీ నాయకులు జగన్నాథం నాయుడు. పార్లమెంటు ఎస్సీ అధికార ప్రతినిధి కేకే రమణ, పార్టీ నాయకులు సదా శంకర్ నాయుడు, గోపాల్ రెడ్డి. రవీందర్ రెడ్డి, నరసింహులు నాయుడు. మునేంద్ర యాదవ్, తదితరులు పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

## వరద బాధ్యత ప్రాంతాల్లో నిత్యావసరాలు పంపిణీ

**గూడూరు, మేజర్ న్యూస్:** శ్రీ విజయ దుర్గ పీఠం తరపున లక్ష రూపాయల చెక్కును కోట సునీల్ కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు. అనంతరం వెదురుపాక పీఠం నుండి 3500 మందికి సరిపడా నిత్యవసర వస్తువులతో పాటు మంచినీళ్లు పాల ప్యాకెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కోట సునీల్ కుమార్ రాజకీయ నేతలకు దీటుగా సమాజ సేవకుల్లో కష్టాలు, బాధల్లో పాలుపంచుకునే వారిని ప్రజలు కూడా తమ హృదయాల్లో పెట్టుకుంటారు. అలాంటి వారిలో గూడూరు పట్టణానికి శ్రీసాయి సత్సంగ నిలయం చైర్మన్, కోట అసోసియేషన్ అధ్యక్షులు కోట సునీల్ కుమార్ స్వామి. గూడూరు నియోజకవర్గ ప్రజలకు ఏకష్ట మొచ్చినా తానున్నానంటూ సునీల్ కుమార్ స్వామి ముందుకువస్తారు. ఆపద్బాంధవుడు మాదిరిగా ఆదుకుంటారు. మానవాళిని వణికించిన కోవిడ్ సమయంలోనైనా, కేరళ, చెన్నై, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో సంబవించిన వరదల్లోగాని ఇటీవల సంబవించిన తుఫాన్ లు, వరదలకు ఇప్పుడు తాజాగా విజయవాడలో సంభవించిన వరదల బాధితులకు అండగా నిలిచి గూడూరు నుండి లారీల ద్వారానిత్యవసర సరుకులు స్వయంగా తీసుకోని ముంపు ప్రమాద ప్రభావిత ప్రాంత గ్రామాల ప్రజలకు సరుకులు, బిస్కెట్ లు, పాలు, మంచి నీళ్ళ బాటిల్ లు అందజేశారు. వారికి అవసరమైన సహాయం చేయడంలో కోట సునీల్ కుమార్ స్వామి తన ప్రత్యేకతను చాటుకున్నారు. విజయవాడ లోని పునరావాస కేంద్రాలకు వెళ్లి అక్కడ వారికి అవసరమైన భోజన,



వసతి ఏర్పాట్లను చేశారు. విజయవాడ బుడమేరు ప్రాంత ప్రజలకు అండగా నిలిచారు. గూడూరుకు చెందిన వారితోపాటు ఎన్‌విజికే కుమార్ విజయవాడ పీఠ భక్తురాలు విజయ దుర్గ, హైదరాబాద్ చెందిన శుభ అందజేసి వరద బాధితుల సహాయ కార్యక్రమంలో మమ్మల్ని ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిన ఎంవి జే కే కుమార్ కి, త్రినాధ్ జి , కిషోర్ రెడ్డి, వంశీకృష్ణ, వెంకటేష్, త్రిమూర్తులు, రాము లతోపాటు మాతోపాటు ప్రయాణం చేసి అక్కడే ఉన్నారు. అర్హులందరికీ ఆహారాన్ని అందించిన సమరసత సేవా ఫౌండేషన్ కమిటీ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ పరిసరా ప్రాంతాలు దయనీయమైన ఉన్నాయి. అక్కడ ప్రజల పరిస్థితి దయనీయంగా ఉన్నాయి. అందువలన మరో వారంలో మరొక్కసారి వారికి నిత్యవసర వస్తువులను సేకరించి తీసుకువెళుతున్నట్లు కోట సునీల్ కుమార్ స్వామి తెలిపారు.

## మట్టి గణపతులు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించాలని రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పాతవీరాపురంలో ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి అధ్యక్షతన రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిట్టి చేతులతో మట్టి గణపతి, మట్టి గణపతికి జై పర్యావరణ పరిరక్షణకు



సై కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు, సామాజిక వేత్త డాక్టర్ రమేష్ నాథ్ విద్యార్థుల చేత మట్టితో వినాయక విగ్రహాలు తయారు చేయించి దేశవ్యాప్తంగా వినాయక చవితి పండుగ జరుపుకునే ప్రతి ఒక్కరూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయక విగ్రహాలను వాడకుండా మట్టితో చేసిన విగ్రహాలనే వాడాలని మట్టి గణపతికి జై అనాలని పర్యావరణ పరిరక్షణకు సై అనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగు పండితులు డాక్టర్ దేవరాజులు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన పర్యావరణంలో సమతుల్యత దెబ్బతిని భూమి కలుషితమై ప్రకృతి విపత్తులకు దారితీస్తుందని కనుక అలాంటి విగ్రహాలు వాడకుండా మట్టితో చేసిన వినాయకుడి విగ్రహాలకు పూజ చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో వినాయకుని విగ్రహాలు చక్కగా తయారుచేసిన విద్యార్థులకు రీచ్ గ్లోబల్ తరపున బహుమతుల ప్రదానం చేసి పిల్లలందరికీ చాక్లెట్లు పంచి ముందస్తు వినాయక చవితి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, డాక్టర్ దేవరాజులు, వెంకటేశ్వర్లు, ఉషారాణి, హరి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని పరిరక్షించండి

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు ఎన్సిసి ఆధ్వర్యంలో శుక్రవారం, మట్టి గణపతిని తయారు చేయడము, మట్టి గణపతిని పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలు మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కళాశాల విద్యార్థులు స్థానిక చెరువు నుండి మట్టిని సేకరించి వినాయక విగ్రహాన్ని తయారుచేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులు రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిలో మమేకమవుతూ నేల, నీరు, చెట్టు, పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడము మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతుందని, ఇది మన భారతీయ సంస్కృతి యొక్క గొప్పదనం అని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలలో కాలుష్యానికి కారణమయ్యే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే



విగ్రహాలతో పూజించడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, భారతీయ పండుగల వెనుక పర్యావరణ పరిరక్షణ దాగి ఉందని, మట్టి గణపతిని పూజిస్తాం, పర్యావరణాన్ని కాపాడుతామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరము కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు అందరూ కలిసి మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ బాబు, కార్తీక్, ప్రసాద్, మీనా తదితర అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన

**- కుప్పం మున్సిపల్ కమిషనర వి.శ్రీనివాసులు**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పురపాలక సంఘం పరిధిలోని 3వ వార్డు బైరుగానిపల్లి, బాబునగర్ లలో శుక్రవారం కుప్పం మునిసిపల్ కమిషనరు వి.శ్రీనివాస రావు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వివిధ రకాల సమస్యల పై అర్జీలను స్వీకరించి ముఖ్యంగా పెన్షన్ మరియు హౌసింగ్ స్కీంకు సంబంధించి ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయని ఆయన తెలియజేసారు. స్వీకరించిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీ దారులకు ఎండార్స్ మెంట్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ టిడిపి అధ్యక్షులు ఎస్.రాజకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్‌ఎస్. సత్యేంద్ర శేఖర్, మునిసిపాలిటీ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, 3వ వార్డు స్థానిక ప్రజా ప్రతినిధులు, పురపాలక సంఘం సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# తుమ్మలగుంటలో కొలువుదీరిన తమలపాకు వినాయకుడు..!

**10 అడుగుల ఎత్తు.. 7 అడుగుల వెడల్పు**

**భక్తులను ఆకట్టుకునేలా సిద్ధం చేసిన కార్మికులు**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రతి ఏటా రకరకాల ఆకృతులతో వినాయకుడిని తయారు చేయించడం.. అందమైన సెట్టింగులతో వినాయకుని మండపాన్ని అలంకరణ చేయించడం చెవిరెడ్డి ప్రత్యేకత. గత 12ఏళ్లుగా ప్రతి ఏటా వినాయకచవితికి వినూత్న రీతిలో వినాయక ప్రతిమను భక్తుల సందర్శనార్థం ఏర్పాటు చేయిస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా తుమ్మలగుంట తన గ్రామంలో సరికొత్తగా తమలపాకుల వినాయకుని ప్రతిమను తయారు చేయించారు చెవిరెడ్డి. వినాయక చవితి పర్వదినాన తమలపాకుల వినాయకునికి ప్రత్యేక పూజలు ఆయన నిర్వహించనున్నారు.

**పర్యావరణ రహితంగాతమలపాకు వినాయకుని వైశిష్ట్యం**

సనాతన భారతీయ చరిత్రలో తమలపాకులకు ఒక విశిష్టత ఉంది. ప్రతి ఇంటా జరిగే శుభ, అశుభ కార్యాలతో పాటు పండుగల వేళ దేవతా మూర్తులకు నిర్వహించే పూజాదికాలు, యజ్ఞ, యాగాలలో తమలపాకులకు ప్రథమస్థానం కల్పిస్తారు. హిందూ సాంప్రదాయం ప్రకారం తమలపాకు లేకుండా ఎటువంటి పూజలు నిర్వహించకి. అంతేకాదు తమలపాకు దివ్యఔషధ గుణాలు కలిగియుంటుందని ఆయుర్వేద శాస్త్రం కూడా చెబుతోంది. దేవతలు సైతం ప్రీతికరంగా స్వీకరించే తమలపాకులతో తయారైన వినాయకున్ని దర్శించుకుంటే సకల సౌభాగ్యాలు కలుగుతాయన్న ని ప్రతీతి. ఎంతో విశిష్టత కలిగిన తమలపాకు వినాయకుని దర్శనార్థం భక్తులు తరలి రావాలని నిర్వాహకులు కోరుతున్నారు.



## జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వినాయక చవితి సందర్భంగా జిల్లాలోని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పర్యావరణ హితంగా ఉత్సవాలు జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ నేడు ఒక ప్రకటనలో వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి ఎంతో పవిత్రమైన పండుగ అని, అన్ని విఘ్నాలను, సంకటాలను హరించి విజయాన్ని అందించే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరి ఇంటా విఘ్నాలు తొలగి వారు ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సౌభాగ్యాలతో సిరి సంపదలతో తుల తూగాలని సుహృద్భావ వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను ఉపయోగించాలని, పర్యావరణానికి హాని చేసే కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలను వాడరాదని, ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేలా మట్టి వినాయకులని ఉపయోగించాలని కలెక్టర్ తెలిపారు.

# సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై కేసు నమోదు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

గత నాలుగు రోజులుగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై వస్తున్న లైంగిక కేసుకు సంబంధించి బాధితురాలు వరలక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై కేసును తిరుపతి ఈస్ట్ పోలీస్టేషన్ లో నమోదు చేశారు. సెక్స్‌వల్ హెరాస్ మెంట్ చేస్తూ, శారీరకంగా అనుభవిస్తూ, తనని అత్యాచారం చేసినట్లు బాధితురాలు ఎమ్మెల్యే పై ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. భీమాస్ పారడైజ్ రూమ్ నంబర్ 105, 109లో ఆమె ప్రమేయం లేకుండా అత్యాచారం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఈస్ట్ పోలీసులు భీమాస్ పారడైజ్ హెూటల్‌లోని సీసీ ఫుటేజీ సేకరించడం జరిగింది. నేడో, రేపో తన ఎమ్మెల్యే పదవికి కోనేటి ఆదిమూలం రాజీనామా చేసే అవకాశం కనబడుతున్నాయి.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల వాహనసేవల బుక్‌లెట్ ఆవిష్కరణ



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను టీటీడీ ఈఓ శ్యామలరావు ఆవిష్కరించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈఓ కార్యక్రమం అనంతరం ఈ ఆవిష్కరించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఇందులో బ్రహ్మోత్సవాల సమస్త సమాచారంతో ఆకట్టుకునే రంగులతో, చిత్రాలతో బుక్‌లెట్‌ను ముద్రించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ శ్రీధర్, సీఈ సత్యనారాయణ, సిపిఆర్ఓ డాక్టర్ టి.రవి, ప్రెస్ పబ్లికేషన్స్ ప్రత్యేకాధికారి రామరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**తిరుమలలో భక్తులకు తిలక ధారణ ప్రారంభం...** తిరుమలలో శ్రీవారి భక్తులకు తిలక ధారణ కార్యక్రమాన్ని టిటిడి ఈఓ జె.శ్యామల రావు శుక్రవారం ప్రారంభించారు. తిరుమల ఏటీసీ సర్కిల్ వద్ద ఈవోకు, భక్తులకు శ్రీవారి సేవకులు తిలక ధారణ చేశారు. ఈఓ మాట్లాడుతూ తిరుమలలో భక్తులకు తిలక ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీవారి సేవకులు తిరుమలలోని ఏటిసి, సుపథం, వరాహస్వామి ఆలయం, కళ్యాణకట్ట, విక్యూసి 1, 2ల వద్ద నిరంతరాయంగా తిలకధారణ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ శ్రీధర్, సిపిఆర్ఓ డాక్టర్ టి.రవి, పిఆర్ఓ పి.నీలిమ, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.





# 90 రోజులలో శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తి నియోజకవర్గం 90రోజులు తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో అనేక మార్పులు తీసుకొచ్చామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పత్రికా విలేకరులు సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90రోజులు మా పరిపాలనలో బీసీ హాస్టల్. ఎస్సీ హాస్టల్. కాసా గార్డెన్ గురుకుల పాఠశాల. పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్. అభివృద్ధి చేసి చూపించామని తెలిపారు. మండలానికి రెండు కోట్లు నిధులు విడుదల చేయడం జరిగింది. ఆ నిధులు కాలువలు. చెరువులు పూడిక తీత. డ్రైనేజీలు నిర్మాణం చేపడతాము మని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ చేపడుతున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో బెట్టింగులు. గంజాయి అమ్మకాలు. పేకాట. ఆన్లైన్లో నెంబర్లు ఆడడం. వాటి నిర్వహించే వారి పేర్లు సేకరించడం జరిగింది. వారందరినీ బైండవర్ చేసుకుని కఠినంగా శిక్షిస్తాము. వారి వలన యువతీ యువకులు పూర్తిగా పక్కదారి పడుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో అక్రమ కట్టడాలను కూల్చి వేస్తామని తెలిపారు. శ్రీకాళ హస్తి పట్టణం రాజీవ్ నగర్ ప్రాంతంలో వైసీపీ నాయకులు అక్రమ కట్టడాలను కూల్చి వేయడం జరిగింది. సమగ్ర సర్వే ద్వారా పేద వారికి సహాయం చేస్తామని తెలిపారు. రాజీవ్ నగర్ నా మానస పుత్రిక దానిపై ఎవరు చెయ్యేసినా ఒప్పుకునేది లేదు. విజయవాడ వరద బాధితులకు పరిశ్రమలు ద్వారా డొనేషన్స్ వసూలుచేసి సీఎంకి అందజేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీఓ, తహసీల్దార్ పాల్గొన్నారు.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|

## నెలవల రాజేష్ జన్మదిన వేడుకల్లో తెదేపా నాయకులు

**ఓజిలి, మేజర్న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ డైనమిక్ లీడర్



నెలవల రాజేష్ జన్మదిన సందర్భంగా శుక్రవారం నెలవల రాజేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఓజిలి మండల టిడిపి కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనుమూరు గోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కంకణాల వరప్రసాదరావు, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య, పాదర్తి ప్రకాష్ నాయుడు, ఉదయ్, వెంకటయ్య, మైనారిటీ నాయకులు ఖలీల్ భాషా, రఫీ. ఈశ్వర్ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చవితి నిర్వాహకులకు టీ షర్టు పంపిణీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** వినాయక చవితిని పురస్కరించుకుని చవితి వేడుకలు నిర్వహించే మండపాల నిర్వహకు లకు టీ షర్టు పంపిణీ చేశారు. కాళంగి యూత్ కోరిక మేరకు అరవింద్ చారిటబుల్ ట్రస్ట్, జిన్ అకాడమీ ఆధ్వ ర్యంలో తయారు చేసిన టీ షర్టులను శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాల సుబ్రమణ్యం సుధాహ స్కూల్లో నిర్వాహకులకు అందజేసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాళ్ మధు, జెన్ అకాడమీ కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, కాళంగి యూత్ వెంకటేష్, చెందు, జీవన్, తరుణ్ పాల్గొన్నారు.

## భార్యను మందలించారని వ్యక్తి పై కత్తితో దాడి

**తడ, మేజర్న్యూస్:** మండల పరిధిలోని అపాచీ క్రాస్ రోడ్డు వద్ద గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు దగ్గర కేవీబీపురం మండలానికి చెందిన కాలంగి గ్రామస్తుడు మద్రాస నాగరాజు పై సూళ్లూరుపేట పట్టణం కోళ్ల మిట్ట ప్రాంతానికి చెందిన అత్తిరాల ఓంకార్ అనే వ్యక్తి కత్తితో దాడి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. తడ పోలీసుల సమాచారం మేరకు మాదరాస నాగరాజు చెల్లెలు పార్వతి ఆమె భర్త ముత్తుకు 10 రోజుల క్రితం మనస్పర్థలు రావడంతో ఆమె సూళ్లూరుపేట పట్టణం కోళ్ల మిట్ట ప్రాంతం లో ఉన్న తన స్నేహితురాలు అత్తిరాల కామాక్షి ఇంటికి వచ్చినట్లు నాగరాజు తెలుసుకొని అక్కడికి వచ్చి తన చెల్లెలికి నచ్చచెప్పి ఇంటికి తీసుకొని వెళ్ళుటకు ఆటో ఎక్కే క్రమంలో నాగరాజు కామాక్షిని మా చెల్లెలు మీ ఇంట్లో ఎలా పెట్టుకుంటారు అని మందలించినట్లు అంతట కామాక్షి తన భర్తకి తెల్పడంతో వెంటనే కామాక్షి భర్త ఆటోలో వెళుతున్న నాగరాజును వెంబడించి తడ మండలం అపాచీ క్రాస్ రోడ్ వద్ద ఎలా ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్ద ఆపి నాగరాజుపై కత్తితో దాడి చేయడంతో నాగరాజు గాయపడ్డాడు గాయపడిన వ్యక్తిని స్థానికులు సూళ్లూరు పేట ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు హాస్పిటల్ కి చేరుకొని విచారించి అత్తిరాల ఓంకార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తడ పోలీసులు తెలిపారు.

## వరద బాధితులకు సాయంగా కదిలిన బీసీవై పార్టీ!

**పుంగనూరు, మేజర్న్యూస్:** విజయవాడ నగరంలోని వరద ముంపు బాధితులకు తన వంతు సహాయం చేయడం కోసం. బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ఆదేశాలతో వరద ముంచెత్తిన ఓల్డ్ పేట, న్యూ పేట, బసవతారకం నగర్, భవాని పురం, డబ్బాకొట్ల సెంటర్ ప్రాంతాల్లో పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.. ఈ నేపథ్యంలో మొదటి దశలో మొన్న నిత్యవసర సరుకులుపంపిణీ చేయగ, ఈరోజు రెండో దశలో భావానిపురం, సింగ్ నగర్ ప్రాంతాల్లో దాదాపు 2 వేల కుటుంబాలకు బియ్యం పంపిణీ జరిగింది. ఇదే కాదు, మరో దశలో కూడా బాధితులకు కావాల్సిన సాయం



అందించడానికి పార్టీ సిద్ధంగా ఉందని, ఏమి అవసరమో గుర్తించి, త్వరలోనే మరో మారు సాయం అందిస్తా మని అధినేత రామచంద్ర యాదవ్ ప్రకటించారు.. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభి మానులు పాల్గొన్నారు.

## వరద భాదితులకు జీజేఎం చేయుత



**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపు మేరకు జిజేయం చారిటబుల్ ఫౌండేషన్ చిత్తూరు సైతం అంటూ దాతలు విరాళంగా అందించిన రూ.30 లక్షలకు పైగా విలువ కలిగిన నిత్యావసర వస్తువులు మొదటి వాహనం శుక్రవారం విజయవాడ చేరుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు ఆదేశానుసారం విజయవాడ 16వ వార్డులో వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యల్లో పాల్గొన్న చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నిత్యావసర వస్తువులను 16వ వార్డు లోని ప్రతి ఇంటింటికీ వరద బాధితులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు నియోజకవర్గ సమన్వయ కర్త పల్లెంటి సునీల్ కుమార్ సంబంధిత అధికారులు, ఉమ్మడి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్ నందు పారిశుద్ధ్య కార్మికులు సమ్మె

**పలమనేరు, మేజర్న్యూస్:** స్థానిక ఏరియా ఆసుపత్రి నందు పారిశుద్ధ్య పని చేస్తున్న కార్మికులకు 6 నెలలుగా వేతనాలు రాలేదని ఆవేదన దీనికి ఫలితంగా ఏరియా హాస్పిటల్ ముందు 6వ తేదీ శుక్రవారం కార్మికులు నిరసన వీరికి సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు ఐద్వా జిల్లా కార్యదర్శి భువనేశ్వరి కె.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ లు సమ్మెలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ ఆసుపత్రి నందు విధులు నిర్వహించకపోతే పారిశుద్ధ్య లోపం ఎక్కువ ప్రమాదం ఉందని దీనివల్ల పేషెంట్లు అనారోగ్యంతో ప్రాణాలు వదిలి పరిస్థితులు వస్తాయని దీని దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టర్లు వెంటనే పారిశుద్ధ కార్మికులకు జీతాలు ఇప్పించి వారి ద్వారా పనులు చేయించుకోవాలనితెలిపారు. అనంతరం సూపర్డెంట్ మమతారాణి, ఆర్.ఎం శారద వారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మీరు ఇచ్చిన వినతి పత్రం ఉన్నతాధికారులకు చేరవేసి త్వరలోనే జీతాలు ఇప్పిస్తామని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం కార్మికులు మాట్లాడుతూ.... జీతాలు పడేంత వరకు సమ్మె కొనసాగిస్తామని విధులకు హాజరు కామని కరాకండిగావారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవ,కార్యదర్శి లోకేష్, లతా, గీత, శ్యామల, సుజాత, అశ్విని, నాగమ్మ, బుజ్జమ్మ పాల్గొన్నారు.



## దేశం కోసం బీజేపీలో సభ్యత్వం తీసుకోండి

### బీజేపీ కిసాన్ మోర్చా నాయకుల పిలుపు

**తిరుపతి ప్రెస్క్లబ్, మేజర్న్యూస్:** మన దేశం భారతీయ ధర్మం దేశ అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా నాయకులు ప్రసాద్ రాయల్ మోహన్ బాబు ప్రతాప్ తదితరులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రెస్క్లబ్లో వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి ఒక్క కులంలోని ప్రజలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో "విశ్వకర్మ యోజన" పథకాన్ని ప్రవేశపెట్టారని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ పథకాన్ని నిర్వీర్యం చేశారని మండి పడ్డారు. ప్రస్తుతం అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది కావున అన్ని కులాల వారు ఈ పథకాన్ని వినియోగం చేసుకోవాల్సిందిగా వారు కోరారు. రాష్ట్రంలో ప్రతి మూడు ఏళ్లకు ఒకసారి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతోందని ఇందులో భాగంగా ఇప్పటికే అధిక సంఖ్యలో బిజెపి సభ్యత్వం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. బిజెపిలో సభ్యత్వం తీసుకోవడానికి 8800002024 నెంబర్ కు కాల్ చేసి తద్వారా దరఖాస్తు ఫిలప్ చేసి సభ్యత్వం పొందవచ్చని వారు వివరించారు.

## జిల్లా టిడిపి నాయకులు ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ

**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:** చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నగర ప్రజలకు ఉచితంగా మట్టి విగ్రహాల ను నగరంలోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్.రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కటారి హేమలత పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలందరూ మట్టి విగ్రహాలని వినియోగించాలని,వినాయక చవితి పండుగను కుటుంబ సభ్యుల తో ఆనందంగా గడపాలని జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధివెంకటేష్ యాదవ్, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తెలుగుదేశం పార్టీకి చెందిన మట్టి విగ్రహ దాతలు



విజయ్ తేజ మోహన్ రాజ్ యుగంధర్, గోపాల్, ధరణి, ప్రకాష్ యువరాజ్, వ్యాపారవేత్త ధరణి కుమార్, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి జయచంద్ర నాయుడు, మాజీ కార్పొరేటర్ రాజశేఖర్ నాయుడు, రాష్ట్ర బీసీ నాయకులు విజయ్కుమార్, యాదవ సాధికార కమిటీ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు.. ఆపన్న హస్తం అందించండి

-అభయ హస్తం గోవింద సేవ మండలి పిలుపు



**తిరుపతి ప్రెస్‌క్లబ్ మేజర్‌న్యూస్:** విజయవాడలో బుడమేరు వాగు పొంగి సింగ్ నగర్ తదితర ప్రాంతాలలో వరదల కారణంగా అక్కడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారికి మీ వంతుగా తోచిన సహాయాన్ని అందించాలని "అభయ హస్తం గోవింద సేవా మండలి" సభ్యులు జగన్నాథం, చంద్రమోహన్, ప్రభాకర్, రామారావు కృష్ణయ్య, సుధీర్ శేఖర్ నగర ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడుతూ వరద బాధితులకు మీ వంతు సాయంగా మీరు వాడని వంట పాత్రలో మిక్సీలు గ్రైండర్లు బట్టలు వాటర్ బాటిల్లు స్కూల్ బ్యాగులు క్యారీలు నోట్బుక్లు పెండ్లు ఇలాంటివి ఏదైనా సరే లీలామహల్ దగ్గర ఉన్న తమ కార్యాలయానికి చేర్చాలని కోరారు. 11వ తేదీ వీటన్నిటిని ఒక లారీలో తీసుకుని వెళ్లి విజయవాడ పరిసర ప్రాంతాల్లోని ఏదో ఒక గ్రామంలో ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. డబ్బు పరంగా కానీ, వస్తు రూపంగా కానీ ఇవ్వాలని అనుకున్న వారు స్థానిక లీలామహల్ సర్కిల్, కీర్తి మెడికల్స్ ఎదురుగా ఉన్న అభయహస్తం గోవింద సేవా మండలి ఆఫీస్ నందు చేర్చాలని కోరారు. మరిన్ని వివరాలకు 9493571115,9133897725 నంబర్లను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పల్లిపట్టు చెందిన కీర్తిశేషులు శ్రీరాములు రెడ్డి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మూడవ వర్ధంతి సందర్భంగా రాస్ వృద్ధాశ్రమం నందు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మోహన్ రాజ్ చిరంజీవి చిట్టిబాబు కుమార్తె ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ1.50 లక్షల ఆర్థిక సహాయం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పురపాలక సంఘం పరిధిలోని 1115 మెప్మా గ్రూపులు వారు పట్టణ సమాఖ్య ఆఫీస్‌లో శుక్రవారం విజయవాడ వరద బాదితుల కోసం 1.50 లక్షల ఆర్థిక సహాయమును మెప్మా సి.ఓ జగదీశ్ చెక్కును కుప్పం మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకు, ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్‌కు అందజేసారు. విజయవాడ వరద బాదితుల సహాయార్థం చెక్కును అందించడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం కమిషనరు వి.శ్రీనివసర్ రావు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు కారణంగా సంభవించిన విజయవాడ వరదబాధితుల కొరకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయం చేయుటకు ముందుకు రావాలని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఓ జగదీశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేటు బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం




**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాదలూరు సమీపంలో జాతీయ రహదారి వద్ద చెన్నైకి చెందిన ఇంట్రా సిటీ ట్రావెల్ కి చెందిన పి వై 01డి బి 1474 బస్సు చెన్నై నుండి హైదరాబాద్ కు వెళుతుండగా కాదలూరు వద్దకు వచ్చేసరికి బ్రిడ్జి వద్ద ముందుగా వెళుతున్న లారీలు తప్పించబోయి బ్రిడ్జిని ఢీకొట్టింది దీంతో బస్సు ముందు భాగం, ఎడమ పక్కన పూర్తిగా దెబ్బ తినడంతో బస్సు అక్కడికక్కడే నడిరోడ్డు పైన నిలిచిపోయింది విషయం తెలుసుకున్న తడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా క్రేన్ సహాయంతో బస్సును పక్కకు పెట్టించారు బస్సు లో ప్రయాణిస్తున్న ప్రయాణాలకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో బస్సు యాజమాన్యం మరియు పోలీస్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతిలోని స్థానిక ఎస్ టి వి నగర్ నందు ప్రకృతి ప్రేమికుడు,పర్యావరణ రక్షకుడు,రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల ఆధ్వర్యంలో శుక్రవారం 100 కుటుంబాలకు మట్టితో చేసినటువంటి 100 విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మట్టి తో చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వాడకూడదని పొరపాటుగా రసాయనాలతో కూడిన విగ్రహాలను వాడటం వలన పర్యావరణ కాలుష్యం ఏర్పడి తద్వారా ప్రకృతి విపత్తులు వచ్చి భవిష్యత్ తరాలు నష్టపోతాయని కాబట్టి అందరూ మట్టి విగ్రహాలని వాడాలని, ఇప్పటికే ప్లాస్టిక్ వినియోగం ఎక్కువ కావడం వలన భూమి కలుషితమై అధిక వర్షపాతం సంభవించినా భూమి పీల్చుకోక నీటి ముత్యాన్ని వరదల రూపంలో విపత్తుల రూపంలో వచ్చి ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతూ కాలుష్యకోరల్లో చిక్కుకుంటున్నారు కాబట్టి మట్టి విగ్రహాలను వాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొర్రి మేకల దేవరాజులు, బాలాజీ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మండలంలో బైరవ ఎస్టీ కాలనీలో యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని కాంక్షిస్తూ వినాయకుని మట్టి విగ్రహాలను యువనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, యువ నేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్. వినోద్ మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం పరిరక్షించుకుంటే అది మనల్ని రక్షిస్తుందని, వినాయక చవితిని పురస్కరించుకొని యువనేస్తం అసోసియేషన్ వలంటీర్లు వెంకటేష్, నాగమణి సహాయంతో కాలుష్య రహిత మట్టి వినాయకుని ప్రతిమలను తయారు చేయించి వీటిని పేదలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రంగులతో కూడిన వినాయక విగ్రహాల వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు నీటి కాలుష్యం కూడా జరుగుతోందని కాబట్టి అందరూ వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలు మాత్రమే ప్రతిష్ఠించి, భక్తిశ్రద్ధలతో పూజించి, నిమజ్జన కార్యక్రమం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ నాగమణి, వాలంట్రీలు వెంకటేష్ స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.



## విజయం విద్యా సంస్థల్లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

- విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక సుందరాజపురం విజయం సి బి ఎస్ ఇ పాఠశాల నందు వినాయక చతుర్థిని పురస్కరించుకొని ఘనంగా గణపతి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆటలు, పాటలు, నృత్యాలు, నాటికలతో సందడి చేశారు. ప్రధానంగా"వినాయక జన్మవృత్తాంతం" నాటిక ప్రదర్శన అందరిని అమితంగా ఆకట్టుకున్నదని, విఘ్నాలను పోగొట్టే విఘ్నరాజు పూజ ఎంతో శాస్త్రీయమైనదని, పత్రి పూజ ప్రాధాన్యతలను గురించి, విద్య ఆవశ్యకతను గురించి పాఠశాలల కార్య నిర్వహణ అధ్యక్షులు డాక్టర్. శైలజ మూర్తి పిల్లలకు వివరించారు. అనంతరం పాఠశాల అధ్యక్షులు డాక్టర్. తేజోమూర్తి విద్యార్థులకు, సిబ్బందికి ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.బి కౌసల్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుడి ఆశీర్వాదంతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలి



**ఓజిలి, మేజర్‌న్యూస్:** సీఎం నారా చంద్రబాబు నాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం రాష్ట్రంలో, సూళ్లూరుపేట నియోజకవర్గం లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆటంకాలు, విఘ్నాలు తొలగిపోయి ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నిండేలా విఘ్నేశ్వరుడి దీవెనలు లభించాలని మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిదేవుడైన వినాయకుడు సర్వవిఘ్నాలను తొలగించి మండల ప్రజలకు మంచి చేకూర్చాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని, భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను నిర్వహించుకోవలసిందిగా ఆయన కోరారు. మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు ,వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాణిపాకం ఈఓకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

**కాణిపాకం మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారిగా బాధ్యతలు చేపట్టిన గురు ప్రసాద్ ని శుక్రవారం భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా నాయకులు చిట్టి బాబు కొల్లా , బ్రహ్మానంద రెడ్డి, సుబ్బారెడ్డి, సోమశేఖర్ చౌదరి, లక్ష్మీ ప్రసాద్ తదితరులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వహణ, ఆలయ అభివృద్ధి, గోశాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించి బిజెపి తమ సహకారాన్ని అందజేస్తుందని తెలియజేశారు.

